సికింద్రాబాద్‌పై ఎగిరేది బీఆర్‌ఎస్ జెండానే

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ అభ్యర్థి టీ పద్మారావు
- మోండా మార్కెట్‌లో ప్రచారం


మోండా మార్కెట్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్

బన్సీలాల్‌పేట్: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో గెలిచి బీఆర్‌ఎస్ జెండా ఎగురవేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి టి. పద్మారావు గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. మోండా మార్కెట్ డివిజన్‌లో శుక్రవారం వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రచారంలో బీఆర్‌ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని, ఇది చూస్తుంటే పద్మారావు గెలుపు ఖాయమని తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. కాగా మోండా మార్కెట్ పాట్ మార్కెట్ జువెల్లరీ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ జైన్, సురేశ్ కొటారి, ఉత్తమ్, హిమాన్షు తదితరులు పద్మారావును కలిసి తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ధరమ్ రాజ్ చౌదరి, రామేశ్వర్ గౌడ్, ఆకుల హరికృష్ణ, నాగులు, సత్యనారాయణ, రాములు పాల్గొన్నారు.

సనత్‌నగర్: బీఆర్‌ఎస్ హయాంలోనే ముస్లింల అభివృద్ధి, సంక్షేమం జరిగిందని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సనత్‌నగర్‌లోని జాఫ్రీ మసీదు వద్ద శుక్రవారం ముస్లింల ప్రార్థనల అనంతరం వారిని కలిశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, ముస్లిం నాయకులు కరీంలాలా, ఖలీల్, ఫాజిల్, జమీర్, ఇబ్రహీం, ఇమ్రోజ్, సమీవుల్లా, నాయకులు హన్మంతరావు, సురేశ్‌గౌడ్, అశోక్‌యాదవ్, కరుణాకర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, ఆకుల రాజు పాల్గొన్నారు.

పద్మారావుకు మద్దతుగా లాలాపేటలో ..

లాలాపేట: సికింద్రాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా తార్నాక డివిజన్ లాలాపేటలో బీఆర్‌ఎస్ శ్రేణులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ సునీల్ ముదిరాజ్, మల్లికార్జున్, శివశంకర్, పర్శరామ్, వెంకట్, జునైద్, దీపు, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

- సికింద్రాబాద్ పార్లమెంట్‌లో 9,869 కి 8,054 మంది వినియోగం
- హోం ఓటింగ్‌కూ అనూహ్య స్పందన
- ఈ నెల 14న తుది పోలింగ్‌కు కసరత్తు


పోలింగ్‌లో పాల్గొన్న ఉద్యోగులు

అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా
ఈనెల 8 వరకు పోలైన పోస్టల్ ఓట్లు

సికింద్రాబాద్	1458
ముషీరాబాద్	1063
అంబర్‌పేట్	1542
ఖైరతాబాద్	775
జూబ్లీహిల్స్	1017
సనత్‌నగర్	694
నాంపల్లి	1505
మొత్తం ఓట్లు	8054

సికింద్రాబాద్: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికల అధికారులు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేశారు. నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో 9,869 మంది పోస్టల్ ఓటర్లు ఉన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులంతా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఆనవాయితీ.

పికెట్ కేవీవీ విద్యాలయంలో..

సికింద్రాబాద్ పికెట్‌లోని కేంద్రీయ విద్యాలయం ప్రైమరీ విభాగంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 3 నుంచి ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ఈ నెల 10న పూర్తయింది. చివరిరోజు వరకు 8,054 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకున్నారు. వాస్తవానికి ఈ నెల 8 వరకే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ముగిసినప్పటికీ ఎన్నికల కమిషన్ అధికారులు 10వ తేదీ వరకు పోలింగ్‌ను పొడిగించారు.

హోం ఓటింగ్ పూర్తి...

దివ్యాంగులు, పోలింగ్ కేంద్రానికి వచ్చే వీల్లేని ఓటర్లు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 249 మంది ఉన్నారు. వీరందరి ఇండ్లకు వెళ్లి ఓటును వేయించే హోం ఓటింగ్ కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు ఈ నెల 4, 6 తేదీల్లో రెండు దఫాల్లో పూర్తి చేశారు. మొత్తం హోం ఓటర్ల ఇండ్లకు వెళ్లిన అధికారులు వారిలో 225 మంది ఓటర్లను పోలింగ్‌లో పాల్గొనేలా చేశారు. మిగితా ఓటర్లు నగరంలో అందుబాటులో లేని కారణంగా పోల్ చేయించలేపోయారు.

మధ్య తరగతి ప్రజల కారు 'మారుతి'



రసూల్‌పురా: మధ్య తరగతి ప్రజలకు మారుతి కార్లు ఎంతో ఉపయోగకరమని ఎక్కువ మైలేజ్, తక్కువ మేయింటేనెన్స్ ఉంటాయని మహా వీర్ చక్ర పురస్కార గ్రహిత ఎయిర్ ఫోర్స్ వైస్ మార్షల్ ఏవీఎంసీవీ పార్కర్ పేర్కొన్నారు. తిరుమలగిరి ఏసెర్ మోటార్స్ షోరూంలో నూతన స్విఫ్ట్‌కార్‌ను ఏసెర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ పీటీ చౌదరితో కలిసి శుక్రవారం మార్కెట్లోకి విడుదల చేశారు. కార్యక్రమంలో షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

దానం నాగేందర్‌కు మద్దతుగా ప్రచారం


అడ్డగుట్టలో ప్రచారం చేస్తున్న ఆదం సంతోష్

లాలాపేట: మాణికేశ్వర్‌నగర్ మ్యారేజ్ సొసైటీ నాయకులు సికింద్రాబాద్ అసెంబ్లీ కంటెస్టెడ్ అభ్యర్థి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మాణికేశ్వర్‌నగర్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో మ్యారేజ్ సొసైటీ నాయకులు ఈ. తిరుపతి, బి. యాదగిరి, జి. నర్సింహ, కె. వెంకటేశ్వర్‌రావు, ఓ. కృష్ణ, జి. వెంకటేశ్, జి. సత్తయ్య, ఎస్. సత్యనారాయణ, ఓ ప్రసాద్, వి. రమేశ్, జి. లక్ష్మీనారాయణ ఉన్నారు.

అడ్డగుట్ట: సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా అడ్డగుట్ట డివిజన్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. నేతలు గంట రాజుసాగర్, మంద సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం


వెంకటేశ్వరరావు

చిలకలగూడ : సికింద్రాబాద్ ఆర్యవైశ్య క్లబ్ అధ్యక్షుడిగా చిలకలగూడకు చెందిన ప్రొద్దుటూరి వెంకటేశ్వరరావు (బాబన్న) ఎన్నికయ్యారు. 13 ఏళ్ల క్రితం ఆర్యవైశ్య క్లబ్‌లో చేరిన ఆయన ఈసీ మెంబర్, జనరల్ సెక్రటరీ వంటి అనేక హోదాల్లో పనిచేసి పలు సామాజిక, ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని అన్నారు. సికింద్రాబాద్ పీజీ రోడ్‌లోని ఆర్యవైశ్య అభ్యుదయ సంఘ ప్రాంగణంలోని జూలూరి వీరేశలింగం కల్యాణ మండపంలో ఈనెల 11వ తేదీ శనివారం జరిగే నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆర్యవైశ్యులంతా పెద్దసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

కిషన్‌రెడ్డిని గెలిపించాలి



అమీర్‌పేట: సికింద్రాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ టీటీడీపీ నాయకులు బల్కంపేటలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి సతీశ్, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు రవీంద్ర, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

ఈటలను ..

రసూల్‌పురా: మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదా కేశవ రెడ్డి కోరారు. పార్టీ ఆధ్వర్యంలో రసూల్‌పురా కమ్యూనిటీహాల్, కట్టమైసమ్మ బస్తీ, మూడో వార్డు ప్రియా ఎన్‌క్లేవ్ వద్ద శుక్రవారం జరిగిన స్ట్రీట్ కార్నర్ సమావేశాయిని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రచారం మాట్లాడారు. కార్యక్రమంలో మాచర్ల శ్రీనివాస్ అశోక్, మణికంఠ, దొబ్బ శ్రీను, కిషన్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కేశవరెడ్డి

'ఓటమి భయంతోనే ప్రలోభాలు'


రామును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత

రాంగోపాల్‌పేట్: కంటోన్మెంట్ ఉప ఎన్నిక సర్వేలన్నీ బీఆర్‌ఎస్‌కే అనుకూలంగా ఉన్నాయని, ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆ పార్టీ ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, కంటోన్మెంట్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితతో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్‌కు అభ్యర్థి కరువై ఇతర పార్టీ నుంచి తెచ్చుకున్నారని, ద్వితీయ శ్రేణి నాయకులు లేక బీఆర్‌ఎస్ నాయకులకు కండువాలు కప్పుతున్నారని విమర్శించారు. 30 ఏళ్లుగా నియోజకవర్గానికి సాయన్న చేసిన సేవలు, ప్రజా సేవలో తండ్రి, సోదరిని పోగొట్టుకున్న ఆడబిడ్డకు అండగా నిలిచేందుకు కంటోన్మెంట్ ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. నివేదితను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప తదితరులు పాల్గొన్నారు.

రెజిమెంటల్‌బజార్‌లో..

బీఆర్‌ఎస్ అభ్యర్థి నివేదిత రెజిమెంటల్‌బజార్‌లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే ఇటీవల అనారోగ్యానికి గురై కోలుకుంటున్న స్థానిక నాయకుడు రాము ఇంటికి వెళ్లి పరామర్శించి ఆయనకు ధైర్యం చెప్పారు.

చైల్డ్ హెల్ప్ లైన్‌కు చిన్నారులు


బాలికలను చైల్డ్ హెల్ప్ లైన్ వారికి అప్పగిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

అడ్డగుట్ట: తల్లిదండ్రులు లేక అవస్థలు పడుతున్న ఇద్దరు చిన్నారులను తెలంగాణ తల్లుల సంఘం, ఎంవీ ఫౌండేషన్ సభ్యులు చేరదీసి చైల్డ్ హెల్ప్ లైన్ వాళ్లకు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే.. అడ్డగుట్టలోని శాస్త్రినగర్‌లో తానిషా (9) అమ్మాయి తన చెల్లి(3)తో కలిసి ఉంటుంది. అయితే తల్లిదండ్రులు ఇంట్లో నుంచి వెళ్లిపోవడంతో కొన్ని నెలలుగా ఇద్దరే ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న వారు ఇటీవల బాలికలు ఉంటున్న ఇంటిని సందర్శించారు. వారి తల్లిదండ్రుల ఆచూకీ తెలియకపోవడంతో శుక్రవారం స్థానిక తుకారాంగేట్ పోలీసుల సహకారంతో చైల్డ్ హెల్ప్ లైన్‌కు ఇద్దరు బాలికలను అప్పగించారు. అనంతరం, సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ కొన్ని నెలలుగా ఇంట్లో ఇద్దరు పిల్లలు మాత్రమే ఉంటున్నారని, వారి తల్లి వారానికి ఒకసారి వచ్చి వెళ్తుందని స్థానికులు చెపారన్నారు. ఏదో సమస్య కారణంగా తల్లి ఉండడం లేదని, అందువల్ల పిల్లల బాగోగుల కోసం వారిని హోంకు తరలిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు భాగ్యలక్ష్మి, సువర్ణల తెలిపారు.

వైఎస్సార్ హయాంలోనే ఆసుపత్రి మంజూరు

లాలాపేట: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న దానం నాగేందర్ మాణికేశ్వర్‌నగర్‌కు ప్రభుత్వ హాస్పిటల్‌ను మంజూరు చేశారని మాజీ వార్డుమెంబర్ లాజరస్ తెలిపారు. తార్నాక డివిజన్ మాణికేశ్వర్‌నగర్ (వడ్డెర బస్తీ)లో దానం నాగేందర్‌కు మద్దతుగా శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దానంను ఎంపీగా గెలిపిస్తే హాస్పిటల్ నిర్మాణం తప్పకుండా జరుగుతుందన్నారు. ఏ. శ్రీనివాస్, లింగయ్య, రవి, తులసీరాం, వెంకటేశ్, మాటియా తదితరులు ఉన్నారు.

చాంపియన్ హెచ్‌పీఎస్

సాక్షి, హైదరాబాద్: ఇండియన్ పబ్లిక్ స్కూల్స్ కాన్ఫరెన్స్ (ఐపీఎస్‌సీ) అండర్–14 అఖిల భారత ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్‌పీఎస్–బేగంపేట్) చాంపియన్‌గా అవతరించింది. పుణేలో జరిగిన ఈ టోర్నీలో హెచ్‌పీఎస్ జట్టు ఫైనల్లో 3–2 గోల్స్ తేడాతో వెల్‌హామ్స్ బాయ్స్ స్కూల్ (డెహ్రాడూన్) జట్టును ఓడించింది. హెచ్‌పీఎస్ తరఫున ఫర్హాన్, అస్లాన్, సాయి నిశ్చిత్ ఒక్కో గోల్ చేశారు. విజేత హోదాలో హెచ్‌పీఎస్ జట్టు సుబ్రతో కప్ టోర్నీలో ఐపీఎస్‌సీ తరఫున పోటీపడుతుంది. లీగ్ దశలో హెచ్‌పీఎస్ 1–0తో వైపీఎస్ (పాటియాలా)పై, 1–0తో బిర్లా పబ్లిక్ స్కూల్ (పిలానీ), 3–0తో తాశీ నంబ్యాల్ (సిక్కిం)పై గెలిచి క్వార్టర్ ఫైనల్ చేరింది. క్వార్టర్ ఫైనల్లో హెచ్‌పీఎస్ 2–0తో పిరెగ్రోవ్ స్కూల్ (హిమాచల్‌ప్రదేశ్)పై, సెమీ ఫైనల్లో 4–3తో ద ఎమెరాల్డ్ హైట్స్ ఇంటర్నేషనల్ స్కూల్ (ఇండోర్)పై గెలుపొందింది. హెచ్‌పీఎస్‌కు చెందిన షాయన్ 'బెస్ట్ గోల్‌కీపర్ ఆఫ్ ద టోర్నీ' అవార్డు... ఫర్హాన్ 'బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ' అవార్డు గెల్చుకోవడం విశేషం.

ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు


నివాళులర్పిస్తున్న తెలంగాణ వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ నాయకులు

బన్సీలాల్‌పేట్: శ్రీ బసవేశ్వర 891వ జయంతి వేడుకలను ట్యాంక్‌బండ్‌పై శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ (టీవీఎల్ఎఫ్), వీరశైవ లింగాయత్ కమ్యూనిటీ నాయకులు ట్యాంక్‌బండ్‌పై ఉన్న శ్రీ బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి బసవేశ్వర సిద్ధాంతాలు, ఆశయాలు ఎంతో అవసరమన్నారు. ప్రతిఒక్కరూ బసవేశ్వర ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజహితం కోసం పని చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ వైస్ చైర్మన్ ఎం. వీర మల్లేశ్, ప్రధాన కార్యదర్శి ఎం. శివకుమార్, అధ్యక్షుడు బి. హన్మంతు, ఉపాధ్యక్షులు సీఆర్ గౌరీ శంకర్, గుండప్ప, సతీశ్, రుద్రమ్మ, ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం




నైటింగేల్ చిత్రపటం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న దృశ్యం

గాంధీఆస్పత్రి : తెలంగాణ గవర్నమెంట్ నర్సింగ్ అసోసియేషన్ గాంధీ యూనిట్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అసోసియేషన్ గాంధీ యూనిట్ అధ్యక్షురాలు సుజాత నేతృత్వంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథులుగా గాంధీ సూపరింటెండెంట్ రాజారావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రమేశ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆధునిక వైద్యరంగంలో నర్సింగ్ సిబ్బంది పాత్ర కీలకమన్నారు. మరింత మెరుగైన సేవలు అందిస్తామని నర్సింగ్ అసోషియేషన్ ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. అలాగే ఆస్పత్రి ప్రాంగణంలో రంగవల్లులతో రూపొందించిన నైటింగేల్ ఆకృతి ఆహుతులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు సీహెచ్ సుజాత, ఆర్ఎంఓ–1 జయకృష్ణ, టీజీజీడీఏ గాంధీ యూనిట్ అధ్యక్షుడు భూపేంద్రసింగ్ రాథోడ్, నర్సింగ్ సూపరింటెండెంట్ రోజ్‌లిన్, డెర్మటాలజీ హెచ్‌ఓడీ నర్సింహారావు నేత, శౌరమ్మ, సావిత్రి, లత జ్యోష్న, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నర్సుల దినోత్సవం.. వృద్ధులకు సేవలు

సాక్షి, సిటీబ్యూరో: అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ముషీరాబాద్‌లోకి కేర్ ఆసుపత్రికి చెందిన నర్సింగ్ లీడర్‌షిప్ బృందం సికింద్రాబాద్‌లోని ది లిటిల్ సిస్టర్స్ ఆఫ్ ది పూర్ వృద్ధాశ్రమాన్ని శుక్రవారం సందర్శించింది, వృద్ధులకు అవసరమైన వస్తువులను ఉచితంగా అందజేసింది. అదే విధంగా గురునానక్ మిషన్ ట్రస్ట్ సహకారంతో వెరిటాస్ సైనిక్ స్కూల్ క్యాంపస్‌లో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో నర్సులు పాల్గొన్నారు. నర్సుల సేవలు ప్రశంసనీయమని కేర్ హాస్పిటల్స్ గ్రూప్ సీఈఓ జస్దీప్ సింగ్ కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ విస్సీ అశోక్ త్రిభువన్ పాల్గొన్నారు.

కీర్తికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న నాగేందర్

సాక్షి ఎఫెక్ట్...

పద్మారావునగర్: సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ఎన్నికల ప్రచారంలో గాయపడ్డ కీర్తికి ఆ పార్టీ నాయకులు అండగా నిలిచారు. పద్మారావునగర్‌లో గురువారం నిర్వహించిన ప్రచారంలో వాహనం పై నుంచి హోర్డింగ్ కీర్తి తలపై పడగా తీవ్రగాయమై మూడు కుట్లు పడ్డాయి. ఈ విషయమై సాక్షిలో కథనం ప్రచురితం కాగా, ఆ పార్టీ సీనియర్ నాయకుడు నాగేందర్(రాజప్ప) స్పందించి శుక్రవారం పద్మారావునగర్‌లోని కీర్తి ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి

సనత్‌నగర్: సికింద్రాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా శనివారం నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పిలుపునిచ్చారు. వెస్ట్‌మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద ముఖ్య నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థి పద్మారావుగౌడ్ ర్యాలీని ప్రారంభిస్తారన్నారు. కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.